సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 24, మే 2024 పేజీలు - 8


# అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా ఎస్పి చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇసుక రీచ్ల నుంచి ఇసుక తెచ్చే వారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కొంత మంది దళారులు,మధ్యవర్తులు ఎక్కువ సిమ్ కార్డులు కొని ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని మిగతా 2లో

# ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

**ధాన్యం కొనుగోల్లో రాష్ట్ర ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేదు**

**కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతిలేకపోవడం బాధారం**

**ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాది**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**





బీబీనగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే ధాన్యాన్ని కొలుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని రాఘవాపురం,రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్ర మంత్రి స్వయంగా పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కోనుగోలు చేయకుండా, వెయిటింగ్‌లో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతులకు మిగతా 2లో

### శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు

# ఈ నెల 27న పోలింగ్



## రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ ముగిసే సమయానికి (27.5.2024, సాయంత్రం 4 గంటలు) 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేదమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్-ఖమ్మం -నల్గొండ శాసన మండలి పట్టభద్రులు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికలకు ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి ఉపఎన్నిక సందర్భంగా పోలింగ్ ముగిసే సమయమైన 27వ తేదీ సాయం త్రం 4 గంటల ఆధారంగా చేసుకుని 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారం చేయవద్దని ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అందువల్ల ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీలు ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి వారి ప్రచారాన్ని ముగించాలని ఆమె కోరారు .ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, ఎన్నికలకు సంబంధించిన విషయాలను టీవీలు ఇతర మాధ్యమాలలో ప్రదర్శించకూడదని, అలాగే ప్రజలకు ఎన్నికలకు సంబంధించిన విషయాలు తెలియజేయడం, ఓటర్లను ఆకర్షించడం వంటివి చేయరాదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హుల వుతారని శిక్ష వెల్లడించారు. అందువల్ల శాసనమండలి ఉప ఎన్నికలు పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు 1951 ప్రజాప్రతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్ ను తు .చ తప్పకుండా పాటించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని, ఈ విషయాన్ని వారి కార్యకర్తలకు, రాజకీయ నాయకులకు ర్యాలీలను తీసే వారికి అందరికీ సమాచారం ఇవ్వాలని కోరారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఇతర ప్రాంతాల వారు నియోజకవర్గంలో ఉండకుండా, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ వంటివి తనిఖీ చేసి బయట నుండి వచ్చిన వారిని పంపించివేయాలని, అలాగే లాడ్జిలు, గెస్ట్ హౌస్‌లు అన్నింటిని పరిశీలించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గం, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

# ఆలయంలో నిత్యారాధనలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 49,11,903.



### యాదాద్రి కొండపైన

# ప్లాస్టిక్ నిర్మూలనకు భక్తులందరూ సహకరించాలి

## ఈవో భాస్కర్ రావు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్య క్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణం, హెూమం, జోడు సేవలు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు తప్పని సరిగా సంప్రదాయ దుస్తులు ధరించాలని ఆలయ ఈవో భాస్కర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో జూన్ 1 తేదీ నుంచి నియమాలు ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణ ధర్మ దర్శనంకు వచ్చే భక్తులకు ఈ నియమం వర్తించదని, భక్తులందరూ సహకరించాల్సిందిగా ఆయన కోరారు. ఒకవేళ భక్తులు సాంప్రదాయ దుస్తులు మర్చిపోయి వస్తే వారికి కొండపైన అమ్మే విధంగా పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా యాదాద్రి కొండపైన పూర్తిగా ప్లాస్టిక్ నిర్మూలనకు భక్తులతో పాటు కొండపైన దుకాణారులు పూర్తిగా ప్లాస్టిక్ వాడొద్దని వారికి విజ్ఞప్తి చేశారు. యాదాద్రి కొండ మీద ఎక్కడ చూసినా ప్లాస్టిక్ పేరుకుపోయి ఉందని దాన్ని ప్రక్షాళనకు స్వామి వారి భక్తులు సహకరించాలన్నారు. పక్క రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో పూర్తిగా ప్లాస్టిక్ నిర్మూలనకు వెళ్లే భక్తులు పూర్తిగా ఆ దేవస్థానానికి సహకరిస్తున్నారని ఆలయ ఈవో భాస్కర్ రావు అన్నారు. కొండపైన గాజుతో కూడిన బాటిల్‌లో మంచినీళ్లు అమ్మడానికి దుకాణా దారులు సహకరించడానికి వారు ఒప్పుకున్నారన్నారు. ఇప్పుడున్న మంచినీళ్ల బాటిళ్లు ఒకటో తారీకు అమ్ముకొని తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని దేవస్థానం ఒప్పుకోదని చెప్పాడు. యాదాద్రి ఆలయంలో గురువారం నుండి దేవస్థానం నందు ఆన్‌లైన్ బుకింగ్ సిస్టవమ్ ఏర్పాటు చేసినట్లు, ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు. అదేవిధముగా భక్తులు దేవస్థాన వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ yadadritemple.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా కరెంటు బుకింగ్ ఒక గంట ముందు దర్శనం/ పూజ కైంకర్యములు బుకింగ్ చేసుకొనుటకు అవకాశం కల్పించారు.

## బ్యాంక్ ఉద్యోగులను, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను కలసి ఓటు అభ్యర్థించిన పైళ్ల శేఖరెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃవరంగల్,ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా భువనగిరి పట్టణంలోని బ్యాంక్ ఉద్యోగులను మరియు డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను భువనగిరి మాజీ ఎంఎల్ఎ పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. యువకుడు,విద్యావేత్త,ప్రజాసేవకుడు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో భువనగిరి ఎంఎల్‌సి ఇంచార్జ్ ఇబ్రహీం,పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్, డాక్టర్ జడల అమరేందర్,కొలుపుల అమరేందర్, అంజనేయులు, చింతల కిష్టయ్య, రచ్చ శ్రీనివాస్,పంగరెక్కల స్వామి పాల్గోన్నారు.

## రాజకీయ లబ్ధీ కోసమే ఉత్తమ్ పై ఆరోపణలు

### మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి





నడిగూడెం,మేజర్‌న్యూస్:రాజకీయ లబ్ధీ కోసమే ఉత్తమ్ పై బీజేపీ శాశన సభ నాయకుడు మహేశ్వర్ రెడ్డి మంత్రి ఉత్తమ్ పై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి,ఎంపీపీ జ్యోతి మధు బాబు అన్నారు. గురువారం వారు మాట్లాడుతు నీతి నిజాయితీలకు మారు పేరు ఉత్తమ్ అన్నారు. మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలని డిమాండ చేసారు. పార్లమెంటు ఎన్నికల్లొ ఓటమి భయం తో బీజేపీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## శ్రీశ్రీశ్రీ వేంకటగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీసులను అందుకున్న ఎమ్మెల్యే

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని శ్రీశ్రీశ్రీ వేంకటగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీసులను ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందుకున్నారని మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెల్పారు. అదేవిదంగా వీరితో పాటు ఆలేరు,యాగదిరిగుట్ట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్,గుడిపాటి మధుసుధన్ రెడ్డి కూడ పాల్గోన్ని స్వామి వారి దీవెనలను అందుకున్నారు.



## చెరువు శిఖం కబ్జా చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

### చెరువు సంఘం అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి









కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పెద్ద చెరువు శిఖం కబ్జా చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెరువు సంఘం అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి హెచ్చరించారు. పెద్ద చెరువు శిఖం భూమిలో మట్టి పోస్తుండగా ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వే నెం. 145లో 742 ఎకరాల విస్తీర్ణములో పెద్ద చెరువు ఉండగా కాలక్రమంలో 450ఎకరాలకు పరిమితం అయిందన్నారు. ఇలా చెరువు శిఖం భూముల్లో మట్టి పోసుకుండా వెళ్తే భవిష్యత్‌లో చెరువు ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గత 45 రోజులు నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించకపోవడం బాధాకరం అన్నారు. ట్రాన్స్‌పోర్టు,బస్తాలు,బస్తాల సుతిల్,హమాలీ చార్జీలు సహా మొత్తం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కోసం బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కుండా కేంద్రమే చెల్లిస్తుందని అన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంటే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్రానికి ఏం నొప్పి అని ప్రశ్నించారు. 45 రోజుల నుండి రైతులు తెచ్చిన ధాన్యం ఎండకు ఎండి,వానకు తడిసి మొలకలోస్తుంటే ముఖ్యమంత్రికి సిగ్గనిపిస్తలేదా అని ప్రశ్నించారు. ఆఖరి గింజ వరకు కేంద్ర ప్రభుత్వమే కొలనుగోలు చేస్తుందన్నారు. నాడు కేసీఆర్ వరి వేస్తే ఉరి అని ఇప్పుడున్న ముఖ్యంమంత్రి దొడ్డు వడ్లు వేస్తే ఉరి అని అంటున్నారని మండి పడ్డారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన రేంవత్ రెడ్డి అందులో రైతులకు సంబధించిన గ్యారంటీలు ఎమైపోయిందని అన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ విఫలమైందని,రైతులు బ్యాంక్‌కు రుణం చెల్లించకపోవడంతో ఏ బ్యాంక్ రుణం ఇచ్చే పరిస్థితిలో లేదని అన్నారు. రైతులు పంటలు ఎలా సాగుచేయాలో రాహుల్ గాంధీ చెప్పాలని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం సోయి తెచ్చుకొని రైతుల రుణమాఫీ చేయాలని అన్నారు. దొడ్డు రకం,సన్న రకం అని చూడకుండా అన్నింటికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సన్న రకం సాగును పోత్సహించాలనుకుంటే వాటికి 1000 రూపాయల బోనస్ ఇవ్వాలని అన్నారు. పార్టీ కార్యకర్తలు,బీజేపీ కిషన్ మోర్చాలు కొనుగోలు కేంద్రాలను వెళ్లి రైతులకు అండగా నిలవాలని పిలుపుచ్చారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కొనుగోల్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్‌కు ముందే పంట పెట్టుబడి సాయం అందించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై రైతులతో కలిసి త్వరలో ఉద్యమాలు చేపడతామని కేంద్ర మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూధన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి,రాష్ట్ర అధికారి సురకంటి రంగా రెడ్డి,ఫకీర రాజేందర్ రెడ్డి,పిట్టల అశోక్,మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గాదె లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కడెం పాండురగం,నాయకులు జగన్ మోహన్ రెడ్డి,చందుపట్ల వెంకటేశ్వర్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ఆన్‌లైన్‌లో ఎవరి పేరు మీద బుక్ చేసుకుంటే అక్కడే సరఫరా చేయాలి అన్నారు. ఇసుక ట్రాక్టర్లను అనవసరంగా రోడ్ల పైన ఆపడం వల్ల అనేక ప్రమాదాల జరుగుతున్నాయని అలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయని అన్నారు.

## యర్రవరంలో ముగిసిన వార్షికోత్సవాలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : యర్రవరం దూళ్లగుట్ట బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించిన విషయం తెలిసిందే. వేద పండితుల సమక్షములో గురువారం ముగింపు వేడుకలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. చైర్మన్ నలజాల జగన్నాథం, బాషబోయిన భాస్కర్, బ్రహ్మం, లతీఫ్, వి నాగేశ్వరరావు, సుబ్బారావు, మధు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ



నడిగూడెం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని 486,487 పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీఓ సిహెచ సూర్యానారాయణగురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్ధానిక అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది కి,ఓటర్లు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ తగులకుండా టెంట్ లు వేయించాలన్నారు. దివ్యాంగులకు వీల్ ఛైర్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం గురువారము పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభద్రులను కలిసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, సంచార జాతి అధ్యక్షులు చిన్న యాదగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు పెంట నవీన్, వేముల నరేశ్, ధర్మేందర్ ,జినుకల జయసూర్య, గోలి నందు, బోగా భాను, పండు, బోగ గణేష్ పాల్గొన్నారు.



**మునగాల :** మండల కేంద్రంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ శాఖలు అభ్యర్థి తీన్మార్ మల్ల న్నను గెలిపించాలని గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**నడిగూడేం :** కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



గెలిపించాలని నడిగూడేం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు. గురువారం నడిగూడేం మండలం లొని చాకిరాల లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తీన్మార్ మల్లన్న శాసన మండలి లో ప్రశ్నించే గొంతుక అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూకపంగు వెంకటేశ్వర్లు,రెడ్డి సైదులు, మిట్టగణపుల మోషే, సందీప్ ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



**చివ్వెంల :** పట్టభద్రుల ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమన్నారు.

**భువనగిరి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్,ఖమ్మం మరియు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ అభ్యర్ది తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలన్న పట్టుదలతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి భువనగిరి పట్టణంలోని జీనియస్ స్కూల్ మరియు మధర్ తెరిసా స్కూల్‌లో ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, యువకుడు అయిన తీన్మార్ మల్లన్నను ఈనెల 27వ తేదిన జరుగు ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,సేవాదళ్ రాష్ట్ర నాయకుడు పిట్టల బాలరాజు, భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,మాజీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,కౌన్సిలర్ ఈరపాక నరసింహ తదితరులు పాల్గోన్నారు.



**పెన్‌పహాడ్ :** నిత్యం ప్రజల సమస్యలపై తన గలం, కలం ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచిన జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని మండల కాంగ్రెస్ దొంగరి గోపికృష్ణ అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రోజులు జైలు జీవితం అనుభవించి, 70 దొంగ కేసులను నమోదు చేసిన తీన్మార్ మల్లన్న వెన్ను చూపలేదని అన్నారు. కాంగ్రెస్ బలపరచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బ్రతకాలన్నా, రాజ్యాంగం అమలు జరగాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.

**తుర్కపల్లి :** వర్గల్,ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాల నుండి పట్టభద్రుల ఎంఎల్‌సి



ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ అభ్యర్ది తీన్మార్ మల్లన్నను భారీ మోజార్టీతో గెలిపంచుకోవలసిన అవసరం ఎంతైన ఉన్నదని మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా మండల పరిదిలోని పలుగ్రామాలలో ప్రచారం నిర్వహిస్తు దత్తాయిపల్లి గ్రామశాఖ కాంగ్రేస్ అధ్యక్షులు దేవరుప్పల మల్లేశం ఆద్వర్యంలో తీన్మార్ మల్లన్న స్వగ్రామము మాదాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు కష్టకాలంలో విద్యర్దులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రజా నాయకుడు అని కొనియాడినారు. అలాంటి నాయకుడిని శాసనమండలికి పంపించాల్సిన భాధ్యత అందరిపైన ఉన్నదని తెల్పారు. అందకు ఈనెల 27న జరుగుతున్న ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో దేవరుప్పల ఐలయ్య,దేవరుప్పల బాలయ్య,గుంటి మల్లేష్,జేరిపోతుల చంద్రయ్య,శేఖర్,నర్సింలు పాల్గోన్నారు.

**భువనగిరి :** పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్బంగా ఈనెల 27వ తేదిన జరుగుతున్న



వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాల కాంగ్రేస్ అభ్యర్ది తీన్మార్ మల్లన్నను అత్యధిక మోజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించిఉకోవాలని అందుకు మద్దతుగా భువనగిరి పట్టణంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ కోరారు. ఈ సందర్బంగా పట్టభద్రులను కలసి మల్లన్నకు ఓటు వేయవలసినదిగా అభ్యర్దించారు. నిర్యుదోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నేరుగా మాటలాడుతానని తెల్పిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని తెల్పారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని తెల్పారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ రవి నాయక్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ శేఖర్ నాయక్,రమేష్ నాయక్,ప్రవీణ్ నాయక్ పాల్గోన్నారు.

**దామరచర్ల :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపు కోసం దామచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి విజయ్ రెడ్డి, మద్దిరాల అనీల్, గాలి రవీందర్ రెడ్డి, అనిపిరెడ్డి భారత్ రెడ్డి, నవీన్, భారత్, గలి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**చివ్వేంల :** ఈ నెల 27వ తారీఖున జరగబోవు వరంగల్– ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యావంతులందరూ కూడా ఆలోచన చేయండి గత కేసిఆర్ ప్రభుత్వంలో మీరందరి కోసం ప్రశ్నించి ఎన్నో అవంతరాలు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ఈరోజు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించే అవకాశం మీకు వచ్చింది మీరందరు నిలబడి ఆయన బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న గెలిపించాలని విద్యావంతలను ఆయన కోరారు.

# దేవాలయాలలో పూజలు నిర్వహించిన సందీప్‌రెడ్డి



వలిగొండ మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మండల పరిదిలోని అరూర్ గ్రామములోని ముత్యాలమ్మ గుడి మరియు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాస్థానాలలో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాటలాడుతు భగవంతుడు ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని, ఈనెల 27వ తేదిన జరగనున్ను పట్టభద్రుల ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్దిని గెలిపించాలని కోరుకున్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి,అరూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడితల నాగరాజు,జక్కడి శ్రీనివాస్‌రెడ్డి,ఓరుగంటి స్వామి,బాతాని శ్రీనివాస్,ఆకుల మచ్చగిరి,కలుకూరి రాములు శేఖర్,సురేష్,యాదగిరి పాల్గోన్నారు.

# పూర్వ విద్యార్ధుల సహకారంతో తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకం




భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకంను పూర్వ విద్యార్దుల సహకారంతో నియమించడం జరుగుతుందని నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం పూర్వ విద్యార్ధి అతికం లక్ష్మీనారాయణ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల కో–కన్వీనర్ కొలుపుల వివేకానంద మాటలాడుతు నలుగురు తాత్కాలిక ఉపాద్యాయులను నియమించడానికి పూర్వ విద్యార్దులు సంతోష్ రెడ్డి మరియు వాకర్స్‌క్లబ్ సహకరించడం అభినందనీయమం అని తెల్పారు. కరపత్రాల ప్రచరణకు సహకరించిన డాక్టర్ రాజ్ కుమార్‌ను అభినందించారు. కళాశాలను పూర్తిస్దాయిలో అబివృద్ది చేయడంలో పనులు చేయడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్దులు ఏశాల ఆశోక్,శేక్ అమిద్ పాష,మద్ది వెంకట్ నరసింహరెడ్డి,గొట్టిపర్తి బాలరాజు,చల్లగురుగుల రఘుబాబు,పాల్గోన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొడాల వెంకట్ రెడ్డి గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ దావకానలో వైద్యులతో కలిసి ఆయన రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లెజెండరీ నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చేనెల 4వ తారీఖున రాబోవు లోకసభ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసఫ్, నయీమ్, నదీమ్, కొండల్, సాయి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనములు, సినిమాటోఫోగ్రఫీ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మునుగోడు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నీ కలిసి పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, వంగాల యాదగిరి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రావుల రమేష్, జంగిలి నాగరాజులు ఉన్నారు.




**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనములు, సినిమా టోఫోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ హైదరాబాద్‌లో మంత్రుల నివాసంలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమడిరెడ్డి



వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్,టంటం భార్గవ్,సోమ శివ,ఉప్పలాంచి శ్రీకాంత్,పళ్ళ భాస్కర్ రెడ్డి,దేశం విజయ్,పంజాల సదానంద్ గౌడ్,జస్వంత్ రెడ్డి,వంశీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను గురించి మంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

**యాదగిరిగుట్ట :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ



మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మినిస్టర్స్ క్వాటర్స్‌లో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు జిల్లా ఆలేరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**భువనగిరి :** ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు. నిండు నూరేళ్ళు జీవించాలని, ప్రజా సేవలో ఉండాలని భగంతుని ప్రార్థించినట్టు తెల్పారు.

**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి



వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పిసిసి గెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు.ఈ సందర్భంగా మాటలాడుతు ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ జన్మదిన వేడుకలలో ఈపీసీసీ మైనార్టీ విభాగం ప్రదాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ,అవిశెట్టి పాండు, పసేపునూరి నాగభూషణం,ఇలియాస్,సల్మాన్,జుబేర్,జలీల్ పాల్గొన్నారు.

# నేడు బండి సంజయ్ రాక

కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణంలో జరిగే పట్టభద్రుల సమ్మేళనంలో పాల్గొనేందుకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేడు హాజరవుతారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ నాయకులు విద్యాసాగర్, కనగాల వెంకట్రామయ్య, అక్కిరాజు యశ్వంత్, నూనె సులోచన, యాదా రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య, బండారి కవిత పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పాలనలో 62 సార్లు కరెంట్ పోయినది

## – రాధాంతం చేయవద్దు

## – భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఒక్కసారి కరెంట్ పోతేనే ఇంత రాధాంతం చేస్తున్న ప్రతిపక్ష నాయకులు మరి బీఆర్ఎస్ పాలనలో 62 సార్లు కరెంట్ పోయినది ,సమస్య వచ్చినప్పు పరిష్కారించే మార్గం చూడాలే తప్ప రాధాంతం చేయవద్దు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.భువనగిరి ఏరియా ఆసుపత్రిలో బుదవారం రాత్రి కరెంటుకు అంతరాయం కల్గిన సందర్భంగా ఎమ్మెల్యే మరియు ఆసుపత్రి సుపరిండెంట్‌తో కలసి సమస్యపై చర్చించినారు.ఈ ఏడాదిలో ఒక్కసారి కరెంటు పోతే ఇంత రాధాంతం చేస్తున్నారే, అసలు జరిగిన సమస్యలకు పరిష్కారం చూడాలే తప్ప, అసలు కారణం తెలుసుకోకుండ, సమస్యను పక్కదారి పటించడం సరైనది కాదని తెల్పారు. విద్యుత్ అధికారులు సందర్శించి సమస్యను పరిష్కరించారు. నల్లగొండ జిల్లాలోని దమరచర్లలో పెట్టిన యాదాద్రి పవర్ ప్లాంట్‌ను బొగ్గు నిల్వాలు ఉన్న చోట పెట్ట కుండ లేనిచో చోట పెట్టి విద్యుత్ ఎలా ఉత్పత్తి చేస్తారని తెల్పారు. ఈ కార్యక్రమములో భువనగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

## – మాజీ ఎమ్మెల్యే ఎలగనమోని అంజయ్య యాదవ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీఉప ఎన్నికల్లో తెలంగాణ ప్రజల పక్షాన ప్రశ్నించేగొంతును గెలిపించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ఎలగనమోని అంజయ్య యాదవ్ కోరారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. పట్టాభద్రుల ఎన్నికలు కనుక మంచి ఆలోచనతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని తెలిపారు. నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో 1.60వేల ఉద్యోగాలు ఇచ్చిందని అప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు కాంగ్రెస్ ఉద్యోగ పట్టాలు ఇచ్చి తానే ఇచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఉడగొట్టారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసే కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులను మోసం చేసే కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ఓడించి, ప్రజా పక్షాన పోరాడే బిఆర్ఎస్ అభ్యర్తి ఎనుగు రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

**– నేడు చౌటుప్పల్‌కు కెటీఆర్**

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్తి ఎనుగు రాజేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ చౌటుప్పల్ మండలం దామెర గ్రామ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న పట్టా బద్రుల సమావేశానికి మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హజరవుతున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్తి ఎనుగు రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ విప్ కర్నె ప్రభాకర్ పాల్గొంటున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణ, చౌటుప్పల్ సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు ఉడుగు మల్లేశం, తాడూరి పరమేష్, చిన్నం బాగరాజు, గంజి విజయ్, మోట్ట మహేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.



### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి

## రాకేష్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలం పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆరు నెలలోనే అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు అన్ని రకాల ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే రైతుబంధు ఇవ్వకపోగా రైతు భరోసా పేరిట కాలయాపన చేస్తుందని, సన్న రకం వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం తప్పించుకోవడమేనని, కాంగ్రెస్ చెప్పేటివన్నీ బోగస్ మాటలని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి కొంటుపడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతుడైన ప్రశ్నించే గొంతుక అయిన ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బంధారపు సుమలత లక్ష్మణ్ గౌడ్, మాజీ సర్పంచ్ అందేల హరీష్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు కూతాడి సురేష్, నాయకులు కూతాడి మహేష్, భాస్కర్, మల్లేష్, వెంకటేష్, సాయి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల సందర్భంగా తుంగతుర్తి మండలలోని అన్నారం గొట్టిపర్తి గానుగుబండ దేవునిగుట్ట తండ గ్రామాల్లో మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ ఆదేశానుసారం మండల టీం ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్ తునికి సాయిలు కడారి దేవదాసు, హరీష్, మట్టిపల్లి వెంకట్, పోగుల శ్రీకాంత్ రెడ్డి, బర్ల సోమన్న, నాలిమురళి, తెడ్డు హరిబాబు, యాకన్న, సమ్మద్ పాషా, చిట్టి గుండాగాని శ్రీహరి గుండాగాని సూర్యప్రకాష్, కుశలవరెడ్డి, విరోజీ నాయక్, సుధాకర్ నాయక్, ఉపేందర్ నాయక్, గోపగాని వెంకన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్

### - ప్రభుత్వ అధికారులను అభ్యర్థించిన బిజెపి శ్రేణులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నిక బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి అని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దర్శన వేణు కుమార్ ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ శాఖ కార్యాలయాలలో అధికారులను కలిసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడెగె అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, సీనియార్ నాయకులు నీరుడు రాజారామ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మునుగోడు బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, పందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** నల్లగొండ ,వరంగల్ మరియు ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం కోరారు. ఈ సందర్భంగా స్దానిక ఆర్యవైశ్య భవనంలో ఆత్మీయ సమ్మేళనంను పట్టభద్రులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాటలాడుతు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపితోనే సాధ్యం అని అన్నారు. గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విద్యార్ది దశ నుండే సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహించిన వ్యక్తి అని తెల్పారు. శాసనమండలిలో సమస్యలను ప్రస్తవించే నాయకుడు కావాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య,బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య,జిల్లా నాయకులు కోణతం నాగార్జున రెడ్డి,గౌరు శ్రీనివాస్,కూరాకుల వెంకన్న,చేకూరి మల్లేషం,జక్క మోహన్‌రెడ్డి, మనోహర్,సతీష్,పసునూరి యాదగిరి,మామిడాల యాకేష్,ముత్తినేని తిరుమలేష్, కాంబోజు మహేందర్,టంగుటూరు వెంకన్న,మరాటి అంజయ్య, కందుకూరి ప్రకాశ్,వంగూరి శ్రీను,జినుకాల దశరధ,సతీష్,మత్స్యగిరి, రాము, శివ,శ్రీనివాస్ పాల్గోన్నారు.

### రియాక్టర్ లీకేజీ వల్ల చనిపోయిన నాగరాజు కుటుంబానికి ఎస్వీ ల్యాబ్

## కంపెనీ యాజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

### – బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని ఎస్వి ల్యాబ్ లో రియాక్టర్ లీకేజీ వల్ల చనిపోయిన నాగరాజు కుటుంబానికి కంపెనీ యాజమాన్యం కోటి రూపాయల నష్ట పరిహారము ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు పరిశ్రమ యజమాన్యం కల్పిస్తలేవని మండిపడ్డారు. ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోకుండా లోబయిష్టంగా ఉండడం అధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న కూడా సంబంధిత పిసిబి అధికారులు చౌటుప్పల మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని పరిశ్రమలలో పరిశ్రమలు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలపై పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## బొడ్రాయి ఉత్సవ వేడుక సన్నాహక సమావేశం నిర్వహణ

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వరా స్వామి దేవాలయంలో బొడ్రాయి(నాభి శిల) ఉత్సవ కమిటీ నిర్వాహకులు సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ తేది:02.06.2024 నాడు ఆదివారం రోజున ఉదయం 5.45 నిమిషాలకు మొదలు ఉదయం 9:45 వరకు కొండ మల్లేపల్లి గ్రామంలో ప్రతిష్టింప బడిన నాభిశిల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమములు జరుగుబడును. తదుపరి ఉదయం 10:00 నుండి గ్రామ దేవతల పూజలు, బోనాలు జరుపుకోవాలని తెలిపారు.

## కోఆర్డినేటర్‌గా ముద్దం మల్లేష్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మోద్గులమల్లేపల్లి గ్రామానికి చెందిన ముద్దం మల్లేష్ గౌడ్‌ను నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినట్లు ఎమ్మెల్సీ కన్వీనర్ కపిల్వాయి. దిలీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఘనంగా 54వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

### సీతారాములు దంపతులకు పలువురు శుభాకాంక్షలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్య సంఘం నాయకులు మాల్ మార్కెట్ కు చెందిన బండారు సీతారాములు ధనమ్మ దంపతుల 54వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సీతారాములు దంపతులు స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వుప్పల రమేష్, పోల అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, యూత్ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పోల హరీష్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కంకణాల



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో జరిగిన నసర్లపల్లి గ్రామానికి చెందిన యం.పి.టి.సి చెట్టిపల్లి. కిష్టమ్మ రాములు కుమారుడు మల్లికార్జున్ వనజ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని కిషన్ రావు, కొండల్ రావు, చెట్టిపల్లి రవి, ఆరెకంటి రాధాకృష్ణ, సైదులు, పూల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం వాటిల్లుతున్నా విద్యుత్ శాఖ అధికారుల్లో మారని తీరు

### విద్యుత్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని రైతుల ఆవేదన

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఘాతంతో రైతులకు నష్టం వాటిల్లుతున్నా, విద్యుత్ స్తంభాలు విరిగిపోతున్నా ఏ ఒక్క అధికారి అటువైపుగా వచ్చి చూసి పరిశీలించిన దాఖలాలు లేవని దానికి నిదర్శనమే గత పది రోజుల క్రితం వచ్చిన వర్షానికి ఈదురు గాలులకు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో తాడి చెట్టు కూలిపోయి విద్యుత్ తీగలపై పడి ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు నేటికి వాటిపైన దృష్టి సారించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని మండలంలో పలుచోట్ల విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి చెందుతున్నా, స్తంభాలు నేలకు ఒరిగి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. తాడిచెట్టు కూలిపోయి విద్యుత్ వైర్ల పై పడడంతో విద్యుత్తును నిలిపివేశారే తప్ప ఇంతవరకు ఏ ఒక్క విద్యుత్ శాఖ అధికారి అక్కడికి వచ్చి పరిశీలించి పనులను చేపట్టినదిలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో పొలాలు నాటు పెట్టుకోవడానికి కావలసిన నారు పోయడానికి పొలాలను దున్నడానికి నీరు లేక రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను స్తంభాలను సరిచేసి విద్యుత్తును సరఫరా చేయాలని సమీప రైతులు అధికారులను కోరుతున్నారు.

***విద్యుత్ అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తాం***
***ఏఈ ప్రణయ్ కుమార్***

విద్యుత్ ఏఈ ప్రణయ్ కుమార్‌ని వివరణ కోరగా స్తంభాలు కూలిన ప్రదేశాన్ని పరిశీలించి త్వరితగతిన పనులను చేపట్టి రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్తును సరఫరా చేసే ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.



# ధర్మ సమాజ్ ఎమ్మెల్సీని గెలిపించండి : మహారాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వరంగల్ – ఖమ్మ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ లో పాల్గొన్న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్. సీరియల్ నెంబర్ 11 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంబాబు నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీను మహారాజ్, జిల్లా నాయకులు నరేందర్ శ్రీను, వెంకన్న జగన్ శంకర్ ఎల్లయ్య మహేశ్వర చారి సతీష్, విజయరామరాజు సైదాబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన గుమ్మల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్.

# యోగాసన టాలెంట్ టేస్ట్ విజయవంతం : కడారి మల్లేష్‌జి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాయంలో యోగాసనాలో ఉత్తమ అథ్లెట్స్‌ని తీర్చి దిద్దలని ఉద్యేశంతో ఏజ్ గ్రూప్ 8ఇయర్స్ నుండి 28 ఇయర్స్ మధ్యలో వున్నా యోగ సాధకులకు అవకాశం ఇస్తున్నాము. ఈ నెల 25 తారీఖున శ్రీనగర్ కాలనీ లో బోధి యోగ అండ్ ఫిట్నెస్ సెంటర్‌లో సెలక్షన్ నేషనల్ జడ్జ్ రాయనబోయిన శ్రీను ఆధ్వర్యాయంలో జరుగును, ఇక్కడ సెలెక్ట్ అయినా అథ్లెట్స్ కి వన్ ఇయర్ పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడును కాంటాక్ట్ నెంబర్ 99126 81975, 79959 63880.

### సిపిఎం సీనియర్ నాయకుడు

# అనంత రామ శర్మకు నివాళులు అర్పించిన నాయకులు

### అశ్రునయనాల మధ్య అనంత రామ శర్మకు నివాళులు





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సంతాపం ప్రకటించిన సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి, పలు పార్టీల నాయకులు కమ్యూనిస్టు నేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పెన్న అనంతరామ శర్మ అంత్యక్రియలు గురువారం పార్టీ నాయకులు కార్యకర్తలు బంధువులు శ్రేయోభిలాశల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. బుధవారం రాత్రి పట్టణంలోని రామగిరి లోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని గురువారం పార్టీ నాయకులు, ప్రజల సందర్శనార్థం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఉంచారు. ఈ సందర్భంగా సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చేరుపెల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, డిజి నరసింహారావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నల్లగొండ సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సూర్య నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్,బిజెపి రాష్ట్ర నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు పాల్గొని పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన స్వగ్రామమైన కట్టంగూరు మండలం పిట్టంపల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు బంధువులు పాల్గొన్నారు.

ప్రముఖ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) యోధుడు పెన్నా అనంతరామ శర్మ



మృతి పట్ల నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. నల్లగొండ రామగిరిలోని వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఇటు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లోను ప్రముఖంగా పాల్గొని ప్రజలను ఎంతో ఉత్తేజవంతులను చేసిన గొప్ప నాయకుడు పెన్నా అనంతరామ శర్మ గారని..వారి మరణం పేద బడుగు బలహీన వర్గాల వారికీ తీరని లోటని.. వారు నమ్ముకున్న సిద్ధాంతం కోసం పిడిత తాడిత ప్రజల కొరకు కడదాకా పోరాడిన మహనీయుడని అన్నారు.. వారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుకు..చేసుకుంటూ వారి పట్ల ఎంతో గౌరభావంతో ఉండేవారమని.. భావితరాలకు వారి జీవితం స్ఫూర్తివంతమని అన్నారు. ఈ సందర్బంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలియచేసారు. భౌతిక కాయం వద్ద సిపిఎం నాయకులు. పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, హాశం, పాలడుగు నాగార్జున, సలీం, పాలడుగు ప్రభావతి.. తదితర సిపిఎం నాయకులకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన తమ విచారాన్ని వ్యక్తం చేశారు. పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మెరుగు గోపి, పట్టణ పార్టీ కార్యదర్శి సయ్యద్ జాఫర్ తదితరులు ఉన్నారు.

# కిశోర్‌ను విమర్శలు చేసే అధికారం గుత్తాకు లేదు : నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఎన్.జి.కళాశాలలో ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పట్టభద్రుల ఓటర్లను, ఎన్.జి. కళాశాల అధ్యాపకులను నల్లగొండ–ఖమ్మం –వరంగల్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ మూడో నెంబర్‌లో 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు, సమాజ సేవకుడు కానీ పార్టీల అభ్యర్థులు చీటర్సు, జోకర్స్ అని విమర్శించారు. మరి ముఖ్యంగా పట్టబద్రులు ఆలోచించి విజ్ఞతతో మీ యొక్క ఓటును సమర్ధవంతునికి వేయాలని మరి ముఖ్యంగా నిరుద్యోగుల సమస్యల గురించి ప్రశ్నించే గొంతుక శాసనమండలిలో ఉంటే ప్రభుత్వ హామీలను నిరంతరం శ్రమిస్తాడని తెలిపారు కావున ఓటరు మహాశాలందరూ కూడా మూడవ నంబర్ సీరియల్‌లో నెంబర్లో గల రాకేష్ రెడ్డి పేరు పక్కన ఒకటో నంబరు ఒకటి వేసి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు నోముల క్రాంతి యాదవ్, అంబటి ప్రణీత్, అఖిల్ రెడ్డి, గణేష్, ఉమామహేశ్వర్, ఆంజనేయులు, లింగస్వామి, వెంకన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ, ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ అన్నారు. గురువారము మాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడానికి తీన్మార్ మల్లన్న ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రభుత్వంతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు తీన్మార్ మల్లన్న కృషి చేస్తాడని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సాయి సన్నిధిలో మాజీ మంత్రి ఈటల రాజేందర్

## గోశాల సందర్శన ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### ఈటెల రాజేందర్, సైదిరెడ్డి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని భాజపా సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు ఈటెల. రాజేందర్ అన్నారు. గురువారం చింతపల్లి సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి సన్నిధిలో వేదా బ్రాహ్మణులు ఆశీర్వదించి, బాబా ఫోటో అందజేశారు. పూజ అనంతరం గోశాలను సందర్శించారు. భాజపా పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి, భాజపా నాయకులు, చేనమోని రాములు, శివర్ల రమేష్ గోపిడి అనిల్ రెడ్డి, భాజపా కార్యకర్తలు, ఆలయ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి పనులను ఆకస్మిక తనిఖీ

## డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలోని బత్తిని అంజయ్య ఫారం చెరువు పనులను డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఆన్ లైన్‌లో హాజరు నమోదు, మస్టర్లను పరిశీలించారు. కూలీలతో వేతనాలు అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలి వేతనాలు ఇచ్చే విషయంలో కూలీలను ఎటువంటి ఇబ్బందులకు గురికావద్దని ఎప్పటికప్పుడు వారి వేతనాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనివద్ద ఉపాధి కూలీల సౌకర్యాలను పరిశీలించారు. గ్రామస్థులు అందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జన్నాల వెంకటేశ్వరరావు, యంపివో నరేష్, ఏపీవో రవి, ఈసీ మహేష్, టిఎ ఏకస్వామి, వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# లైసెన్సున్న కలిగిన విత్తన డీలర్ల దగ్గరనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి

## దళారులను నమ్మి నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దు





చండూర్, మేజర్‌న్యూస్ : రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు వివిధ గ్రామాల్లో రైతులకు విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రైతులు ఎల్లపుడూ లైసెన్స్ కలిగి ఉన్న విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మే వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయకూడదని సూచించారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. అదే విధంగా రైతులు సబ్సిడీలో ఉన్న పచ్చి రొట్ట విత్తనాలు అగ్రో రైతు సేవ కేంద్రం చండూరు గట్టుపల్ నందు అందుబాటులో ఉన్నాయని వాటి అందరు రైతులు సద్వినియోగం చేస్కోవాలి అని సూచించారు. కార్యక్రమాల్లో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్, నాగార్జున, శ్రీ లేఖ, శోభరాణి పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌లో విందు... చిందులు...

## పల్లె ప్రగతిలో ఆరోజు ఏం జరిగింది....?

## ఆ అధికారుల పై మండల వ్యాప్తంగా చర్చ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సిబ్బంది కంచె చేను మేసే చందంగా విందులు ఏర్పాటు చేసుకొని జల్సా లాడుతూ చిందులు వేస్తూ ఎన్నికల కోడ్ను పర్యవేక్షించే అధికారే కోడు ఉల్లంఘించి పల్లె ప్రకృతి వనంలో ఆఫీస్ టైంలో తన సిబ్బందితో విందు ఏర్పాటు చేయించుకొని చిందులు వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని ఒక గ్రామ పల్లె ప్రకృతి వనంలో ఈనెల మూడవ తారీఖున పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న పట్టించుకోకుండా ఆఫీస్ టైంలో ఎన్నికల నియమావళిని కాపాడాల్సిన ఆ అధికారి ఇలా చేయడం మండల వ్యాప్తంగా చర్చ నియాంశమైంది. ఆఫీసు టైంలో విధులు నిర్వహించాల్సిన అధికారే క్రింది స్థాయి సిబ్బందితో కాస్ట్లీ మందు, నాటుకోడి, మటన్ కర్రీ జొన్న రొట్టెలతో అనుభవించు రాజా మనల్ని ఆపేదెవడు అనే విధంగా జల్సాలకు తెరలేపారు. ఆఫీస్ టైంలో ఆఫీసులో ఉండాల్సిన ఆ మండల్ బాసే ఉదయం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్రింది స్థాయి సిబ్బందితో మద్యం సేవించి చిందులు వేసినట్లు సమాచారం. ఆరోజు ఆ పల్లె ప్రకృతి వనంలో ఆ సిబ్బంది ఏం చేశారని గ్రామస్తులు ఆరా తీయగా ఈ తతంగం అంతా బట్టబయలైంది. నేనే మండల్ బాస్ను నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని సిబ్బందితో ఆ అధికారి అనడంతో ఆ సిబ్బంది విందు ఏర్పాటు చేసినట్లు సమాచారం. విందుకు రావాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సైతం ఆ అధికారి ఫోన్ చేస్తే పంచాయతీ కార్యదర్శి సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఆఫీస్ టైంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఆ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడి మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ఎరుకల నాంచారమ్మ జాతర

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఎరుకల నాంచారమ్మ జాతరను గురువారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రము అమ్మవారికి మహిళలు డప్పు వాయిద్యాలతో వచ్చి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ గౌడ్, ఎంఆర్ ఐ వెంకట్ రెడ్డి, దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ,తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి రాములు,ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్ గౌడ్, మాజీ సర్పంచ్ అందేల హరీష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సురేష్,నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,ఫకీరు నర్సిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్,నాయకులు తోట బాబు, ఎరుకల సంఘం నాయకులు కుమార్ ,మహేష్ ,భాస్కర్, యాదగిరి, మల్లేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.